## 500 *For all the saints*

1. సద్భక్తితోడ సాక్షులై నిత్య
విశ్రాంతి నొందు వారిc జూడcగా
శ్రీ యేసు నామమున్ స్తుతింతుము
హల్లెలూయా !
జేయు

2. పోరాటమందు వారి దుర్గమౌ
శ్రీ యేసు సంరక్షించు శైలము
అంధత్వ మందు జీవకాంతియు
హల్లెలూయ!

3. ఓ యోధులారా! ధైర్యశాలురై
పూర్వులc బోలి యుద్ధ మాడుcడీ
జీవ కిరీటంబు మీ కబ్బును
హల్లెలూయా !

4. ఓ దివ్యసభ ! స్నేహభావులు !
అన్యోన్య సహవాసమున్

నమ్మిక గల క్రీస్తువారలు!
హల్లెలూయా !

5. మోక్షంబుc జేరి భక్తు లెల్లరు
పిత్రు పుత్ర శుద్ధాత్మలన్ సదా
విజయ గీతితో c గీర్తింతురు
హల్లెలూయా !

– విలియం వాల్షాం హో
అను : ఎచ్. హెన్రీ డేవిస్

# పరలోకానందము

## 501 క్రీస్తు మోక్ష ద్వారము

రా –తోడి తా–అట

శృంగార ద్వారంబు – మా యేసు మోక్ష – మార్గంబున కెంతో – శృంగార ద్వారము ॥శృంగార॥

1. పాలును దేనెయుc – బారెడి కానాను – ప్రదేశ భూములకుc – బ్రవేశ పెట్టు ॥శృంగార॥

2. యెరూషలేమాలయ – పరిశుద్ధ స్థలమందు – పరిశుద్ధ జనులుగ – బ్రవేశ పెట్టు ॥శృంగార॥

3. అత్యంత పరిశుద్ధ – స్థలమందు మమ్ము – నిత్యంబు యాజ –కులగాను జేర్చు ॥శృంగార॥

4. ఇరుకైన నేమది – సరియైన ద్వారంబు – సంకటంబైనను – సౌఖ్యాన జేర్చు ॥శృంగార॥

– తూపిలి యోహాను



## 502 గుమ్మములారా, మీ తలలు పైకెత్తుకొనుడి

రా –ముఖారి తా–ఆది

ఎంతో శృంగార మైనది – యేసుని చరిత – మిది యెంతో వేడ్కై యున్నది – మోక్ష ప్రవేశ = మంతటc దేజో – వంతుcడు క్రీస్తుcడు – చెంతను [1]దూతా – శ్రితజన పఙ్క్తులు – వింతగ నుడువcగ – [2]సంతత నవ్య వ – [3]సంతము గల్గియ – నంతజీవ [4]రస – వంతఫలోప [5]వ – నాంతర ములు ద – ద్రాంత బునగల – పరమపురమునకు = [6]సంతసమున జనె – జయశబ్దముతో ॥ఎంతో॥

1. తెరచి మూయంగ రానట్టి – ద్వారములారా మీ – శిరము లెత్తుకొని యుండుడి – యనాదిగ నుండు – వర [7]క వాటములారా మీరే – యెత్తంగc బడుcడీ = [8]సురచిన మహిమ – [9]స్ఫురణలుగల మీ – దొరతన పరిశు–ద్ధుల [10]కరులగు భీ – కర [11]దురితాత్ముల దురమునc [12]జిదిపి య–పరిమిత [13]బల జయ – [14]బిరుదాంకితు డై – చిరముగ నూతన – యెరుసలేమ పుర – పరిపాలనc [15]ద – త్పరుcడై యిదిగో [16]నెరవుగ వచ్చెను – నిజ భక్తులతో ॥ఎంతో॥

2. సుందర [17]మందానిలమందు–[18]జీవ సంజీవా–నందసౌఖ్య [19]ప్రదమై యుండ – రేబగ లంటని – మందిర వాసులప్పుడు – జయజయశబ్దములc = బొందుగc గ్రీస్తుని – పొగడుచుc బాడుచు – నందఱు పరమా – నందంబునc జె – న్నొంది తనందరి – కిందగు రాజుగ – వందనములు తగ – వరుస నొనర్చుచు – నందముగా ప్రభుc – జెందిన భక్తుల–[20]బృందములకుc దగు – విందు లొనర్చిరి = పొందిక కలిగెను – భూమికి ముక్తికి ॥ఎంతో॥

---

[1]దూతలును నమ్ముకొనినవారును. [2]నిత్యమైన. [3]నూతనమైన వసంతరుతువు. [4]రుచి. [5]తోటలు మొదలైనవి. [6]సంతోషముతో. [7]తలుపులారా. [8]సుందరమైన. [9]శాంతి. [10]శత్రువులైన. [11]యుద్ధమునందు. [12]సంహరించి. [13]బలమును జయమునుగల. [14]నామముచేత ప్రకాశించువాడు. [15]మిక్కిలి ఆశగలవాడు. [16]చక్కగ. [17]చల్లనిగాలి. [18]జీవము కలిగినటువంటవి, జీవము ఇచ్చునటువంటివి. [19]ఇచ్చునది. [20]సమూహములు.